క్లుప్తంగా

కనకమహాలక్ష్మి హుండీల ఆదాయం రూ.3.02 లక్షలు



హుండీల ఆదాయం లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది, భక్తులు

చీపురుపల్లి: పట్టణంలోని కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ఎం.వంశీలక్ష్మి పర్యవేక్షణలో సోమవారం హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. 2025 మార్చి 5 నుంచి 2025 ఏప్రిల్ 28 వరకు భక్తులు హుండీలో సమర్పించిన కానుకలను లెక్కించారు. మొత్తం రూ.3,02,763 ఆదాయం వచ్చిందని దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.దేవస్థానం ఈఓ బి.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం ప్రారంభం



శిక్షణా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి

కొత్తవలస: స్థానిక పాత ఎంపీడీఓ కార్యాలయం వద్ద బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్.కోట నియోజకవర్గ స్థాయి ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి కల్పించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. కేంద్రంలో మొదటి విడతగా 140 మంది మహిళలకు 90 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నామని తెలిపారు.శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఉచితంగా కుట్టు మిషన్‌లు అందజేస్తామని చెప్పారు. పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో ఆరుగురికి గాయాలు



పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న బాధితులు

దత్తిరాజేరు: మండలంలోని దత్తి గ్రామంలో వీధి కుక్కల దాడిలో ఆరుగురు గాయపడిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన టి. రాజేశ్వరి, చిన్నమ్మి, పి. రమ, టి. బంగారమ్మ, టి. సన్యాసప్పడు, టి. రత్నకుమారిలపై ఒక్కసారిగా కుక్కలు దాడి చేయడంతో గాయపడ్డారు. వెంటనే క్షతగాత్రులను స్థానిక పీహెచ్‌సీకి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం కొంతమందికి మెరుగైన వైద్యం కోసం గజపతినగరం సీహెచ్‌సీకి రిఫర్ చేశారు.

సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ఎంపీపీ సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ సుధారాజు, తదితరులు

శృంగవరపుకోట: భర్తాపురం గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీపీ సొండి సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ సుధారాజు సోమవారం భూమిపూజ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సిమెంట్ రోడ్డు నిర్మాణానికి మండల పరిషత్ నుంచి రూ.2 లక్షలు మంజూరు చేశామని చెప్పారు.సర్పంచ్ సుంకరి ఈశ్వరరావు, గ్రామపెద్దలు, నాయకులు రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

పర్యాటకులపై ఉగ్రదాడి హేయం



నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

గజపతినగరం: జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాం ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అత్యంత హేయమని గజపతినగరం కోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాంబాబు అన్నారు. ఉగ్రదాడిని ఖండిస్తూ న్యాయవాదులు నల్ల రిబ్బన్లు ధరించి కోర్టు ఆవరణలో సోమవారం నిరసన తెలిపారు. పహల్గాం మృతుల ఆత్మలకు శాంతి కలగాలని ప్రార్థించారు. బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రామ్‌ప్రసాద్, సెక్రటరీ సాయిసురేష్, సీనియర్ న్యాయవాదులు రమేష్‌రాజు, దేవుడుబాబు, శీర వాసు, ఆదినారాయణ, సాయిశేఖర్, జాయింట్ సెక్రటరీ జెర్రిపోతుల జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

వితంతువులకు వంచన..!

- వితంతువులకు పింఛన్లు మంజూరు చేయని కూటమి ప్రభుత్వం
- జిల్లాలో వితంతు ఫించన్ కోసం ఏడాదిగా 2 నుంచి 3 వేల మంది ఎదురుచూపులు
- పింఛన్ పొందుతున్న భర్త చనిపోతే, ఆయన పింఛన్‌ను భార్యకు బదిలీ చేస్తారట..!
- పింఛన్ రాని వ్యక్తి చనిపోతే ఆయన భార్యకు పింఛన్ ఇవ్వరట..!
- ఇదెక్కడి చోద్యం అంటూ నివ్వెరపోతున్న వితంతువులు



గంట్యాడ: "గంట్యాడ మండలంలో పెదవేమలి గ్రామానికి చెందిన సిరపురపు రాము అనే వ్యక్తి 2024 ఏప్రిల్‌లో మరణించాడు. అతను భార్య కాంతమ్మకు ఇంతవరకు పింఛను మంజూరు కాలేదు. ఏడాది కాలంగా పింఛన్ కోసం ఆమె ఎదురుచూస్తోంది."

"పెదవేమలి గ్రామానికి చెందిన డోకుల నాయుడు అనే వ్యక్తి ఏడాది క్రితం మరణించాడు. అతని భార్య వరలక్ష్మికి ఇంతవరకు వితంతు పింఛన్ మంజూరు కాలేదు. సచివాలయంలో దరఖాస్తు చేయడానికి వెళితే కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులు స్వీకరించి, ఆన్ లైన్‌లో అప్‌డేట్ చేసు కునే ఆప్షన్ ఇంకా ఇవ్వలేదని అక్కడ సిబ్బంది చెప్పడంతో చేసేదేమీ లేక మిన్నుకుండి పోయారు." వీరు ఇద్దరే కాదు, జిల్లాలో అనేక మంది వితంతువులు పింఛన్ కోసం ఎదురుచూస్తు న్నారు. భర్తను కోల్పోయి ఎటువంటి ఆసరా లేని వారిని కూటమి సర్కార్ వంచనకు గురిచేస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పింఛన్ పెంచడమే కాకుండా అర్హులందరికీ మంజూరు చేస్తామని ఎన్నికల ప్రచారంలో గొప్పలు చెప్పిన కూటమి పెద్దలు, అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కరికి కూడా కొత్త పింఛన్ మంజూరు చేయకపోగా, ఉన్న పింఛన్లు ఊడగొడుతున్నారు. కూటమి పెద్దల తీరు అధికారంలోకి రాక ముందు ఒకలా, అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకలా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

వృద్ధాప్య పింఛన్‌దారు చనిపోతేనే...

ప్రస్తుతం వద్ధాప్య పింఛన్ పొందుతున్న వ్యక్తి చనిపోతే,ఆయనకు భార్య ఉంటే ఆమెకు వితంతు పింఛన్ మంజూరు చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి. ఎటువంటి పింఛన్ పొందని వ్యక్తులు చనిపోతే వారి భార్యకు వితంతు ఫించను మంజూరు చేయడం గురించి ఎలాంటి ఆదేశాలు రాలేదు.

– కల్యాణ చక్రవర్తి, డీఆర్‌డీఏ పీడీ

2 నుంచి 3 వేల మంది వరకు ఎదురుచూపులు

జిల్లా వ్యాప్తంగా 2 నుంచి 3 వేల మంది వితంతువులు పింఛన్ కోసం ఏడాదిగా ఎదురు చూస్తు న్నారు. పింఛన్ డబ్బులను పెంచేశామని గొప్పలు చెబుతున్న కూటమి ప్రభుత్వం ... ఈ పదినెలల పాలనలో కొత్తగా ఒక్కరికీ పింఛన్ మంజూరు చేయలేదు. జిల్లాలో అధిక శాతం మంది పేద, మధ్య తరగతి వారే. వృద్ధులు, దివ్యాంగులతో పాటు వితంతువులను కూడా ప్రభుత్వం ఇబ్బందు లకు గురిచేస్తోంది. కుటుంబాన్ని పోషించే భర్త చనిపోతే ఆ మహిళకు ఆసరాగా ఉండాల్సిన ప్రభుత్వమే వారిని అవస్థలు పడేలా చేస్తోంది. పింఛన్ల మంజూరులో కూటమి సర్కార్ నిర్ధయతో వ్యవహరి స్తోందని ప్రజలు చర్చించుకుంటున్నారు. పింఛన్ల విషయంలో గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అనుస రించిన విధానమే సరైందని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. పింఛన్ బదాలయింపు వంటివి లేకుం డా అర్హులైన ప్రతీ ఒక్కరికీ పింఛన్ మంజూరు చేసేవారు. ఆరు నెలలకు ఒకసారి కొత్త పింఛన్లు మంజూరయ్యేవని ప్రజలు అంటున్నారు.

మళ్లీ అదే తీరు..

పింఛన్ల మంజూరు విషయంలో 2014లో అధికారంలో ఉన్నప్పుడు సీఎం చంద్రబాబు నాయుడు ఏవిధంగా వ్యవహరించారో... ఇప్పుడు కూటమి ప్రభుత్వంలోనూ మళ్లీ అదే తీరు చూపిస్తున్నారనే చర్చ ప్రజల్లో జరుగుతోంది. నాటి చంద్రబాబు పాలనను ప్రజలు మళ్లీ గుర్తు చేసుకుంటున్నారు. అప్పటిలో గ్రామాల్లో ఎవరైనా పింఛన్ పొందు తున్న వ్యక్తి చనిపోతే తప్ప మరొకరికి కొత్త పింఛన్ మంజూరు చేసేవారు కాదు. వితంతు పింఛన్ మంజూరులో ఇప్పుడు కూడా అలాంటి మెలికే పెట్టారు. ఇది వితంతువుల పాలిట శాపంగా మారింది. వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వ్యక్తి చనిపోతే అతని భార్యకు మాత్రమే పింఛన్ మంజూరు చేస్తామని కూటమి సర్కార్ ప్రకటించింది. అంటే అది కొత్తగా పింఛన్ మంజూరు చేసినట్టు కాదు.ఆ కుటుంబంలో పింఛనుదారుడు మరణిస్తే దాన్ని అతని భార్యకు బదాలయిస్తున్నారంతే. పింఛన్ లేని వ్యక్తి చనిపోతే అతని భార్యకు పింఛన్ మంజూరు చేయడం లేదు.

ఆర్టీసీ కార్మికుల రిలే నిరాహార దీక్ష



రిలే నిరాహారదీక్ష చేస్తున్న కార్మికులు

శృంగవరపుకోట: ఏపీపీటీడీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు స్థానిక ఆర్టీసీ డిపో ఎదుట ఎన్ఎంయూ నేతలు సోమవారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఎన్ఎంయూ జిల్లా కార్యదర్శి పి.జి.రఫీ, కమిటీ సభ్యులు కె.ఆనంద్, డిపో కార్యదర్శి ఏ.రాజయ్య మాట్లాడుతూ ఉద్యోగ భద్రత 1/2019 సర్క్యులర్ అమలు చేయాలని, ఈహెచ్.ఎస్ స్థానంలో పాత వైద్యవిధానం అమలు చేయాలని కోరారు. నైట్ అవుట్ సర్వీసులకు రూ.150 నుంచి రూ.400 పెంపును అమలు చేయాలని, ఎలక్ట్రికల్ బస్సులు ప్రభుత్వమే కొనుగోలు చేసి, నిర్వహించాలని, నాలుగేళ్లుగా ఆగిపోయిన పదోన్నతులను వెంటనే ఇవ్వాలంటూ కార్మికులతో కలిసి నినాదాలు చేశారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయం



ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను విక్రయిస్తున్న సిబ్బంది

వేపాడ: వీలుపర్తి యూనిట్ పరిధి గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించిన కూరగాయలు, ఆకుకూరలను స్థానిక వెలుగు కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సోమవారం విక్రయించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సేంద్రియ ఎరువులతో పండించిన ఉత్పత్తులను ప్రతీ సోమవారం వెలుగు కార్యాలయం వద్ద విక్రయిస్తామని చెప్పారు. ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేసిన ఆకుకూరలు, కూరగాయలను ఆహారంగా తీసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చని అన్నారు. ప్రజలు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేసి రైతులను ప్రోత్సహించాలని కోరారు. వెలుగు ఏపీఎం సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

• ఈదురుగాలులతో వర్షం



ఎస్.కోట దేవీ జంక్షన్‌లో గాలులకు కూలిన ఫ్లెక్సీ

శృంగవరపుకోట: మండలంలోని పలుగ్రామాల్లో సోమవారం మధ్యాహ్నం ఈదురు గాలులతో వర్షం కురిసింది. బలంగా వీచిన గాలుల ధాటికి ఎస్.కోట పట్టణంలో ఫ్లెక్సీలు ఊడి ఎగిరిపడ్డాయి. స్థానిక దేవీ జంక్షన్, ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంతాల్లో సుమారు 30 అడుగులకు పైగా ఎత్తులో ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీలు నేల కూలాయి. అయితే ఫ్లెక్సీలు నేలకూలే సమయంలో వర్షం కురుస్తుండడం వల్ల జనం రోడ్లపై లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

మే 1 నుంచి సమ్మర్ క్యాంప్



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రఘురాజు తదితరులు

శృంగవరపుకోట: స్థానిక కేంబ్రిడ్జ్ నారాయణ పాఠశాలలో మే 1వ తేదీ నుంచి వేసవి బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు చెప్పారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్.కోటలో గత 18 ఏళ్లుగా వేసవి శిక్షణా శిబిరాన్ని ప్రభుత్వాల సాయంతో సంబంధం లేకుండా స్థానికుల సహకారంతో నిర్వహిస్తున్నామన్నారు. ఏటా సుమారు 150మంది విద్యార్థులను క్రీడాకారులుగా తయారు చేస్తున్నామని వివరించారు. ఈ ఏడాది శిబిరం నిర్వహణకు జిల్లా క్రీడాప్రాధికార సంస్థ, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్‌లు సహకారం అందిస్తున్నాయని చెప్పారు. చీఫ్ కోచ్ శ్రీరాములు మాట్లాడుతూ క్రీడాకారులకు స్థానికుల సహకారంతో క్రీడాదుస్తులు, ఉదయం పాలు, గుడ్లు, సాయంత్రం నిమ్మరసం, గ్లూకోజ్ అందిస్తామని చెప్పారు. శిబిరం ఉదయం 6గంటల నుంచి 8వరకు , సాయంత్రం 5గంటల నుంచి 6వరకు నిర్వహిస్తామని పేర్కొన్నారు. వైస్ ఎంపీపీ సుధారాజు, 'స్నేహ' స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఏ.ఎస్.వెంకటరావు పాల్గొన్నారు.

గురుకుల కళాశాల వద్ద దుకాణాలు తొలగించాలి

చీపురుపల్లి: పట్టణంలోని విజయనగరం- పాలకొండ మెయిన్‌రోడ్‌లో ఉన్న అంబేడ్కర్ బాలికల గురు కుల కళాశాల ప్రహరీని ఆనుకుని ఉన్న దుకాణాలను తొలగించాలని భీమాబాయ్ ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు సాకేటి వెంకటరత్నం కోరారు. ఈ మేరకు ఎంపీడీఓకు లిఖిత పూర్వ కంగా ఫిర్యాదు చేసినట్లు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. గురుకుల కళాశాల ప్రహరీని ఆనుకుని దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు ఎవరు అనుమతులు ఇచ్చారని ఫిర్యాదులో ప్రశ్నించినట్లు స్పష్టం చేశారు. ఆ దుకాణాల పై నుంచి ఎవరైనా కళాశాలలోకి ప్రవేశిస్తే బాలికలకు ఇబ్బందులు తప్పవని భయాందోళన వ్యక్తం చేశారు. బాలికలకు ఇబ్బంది కలిగే సంఘటనలు జరగక ముందే అధికారులు స్పందించి అనధికారికంగా ఏర్పాటు చేసిన దుకాణాలను తొలగించాలని కోరారు.

ఉపాధి పనుల ప్రారంభం

గుర్ల: పెనుబర్తి గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులను స్థానిక నాయకులు తుమ్మగుంటి పరమేష్, సంచాన సన్యాసినాయుడు సోమవారం ప్రారంభించారు. పనిప్రదేశంలో తప్పనిసరిగా టెంట్లు , తాగునీరు అందుబాటులో ఉంచాలని మేట్లకు సూచించారు. నాయకులు అప్పలనాయుడు , సూర్యారావు పాల్గొన్నారు.

ఉత్తర్వుల నిలుపుదల

దత్తిరాజేరు: మండలంలోని పెదమానాపురం పంచాయతీ తాత్కాలిక సర్పంచ్‌గా వైస్ సర్పంచ్ గురుబిల్లి ఆదినారాయణను నియమిస్తూ ఉన్నతాధికారుల ఆదేశాలతో ఈనెల 26న ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్ ఉత్తర్వులు ఇచ్చారు. అయితే ఆ ఉత్తర్వులను నిలిపివేస్తు న్నట్లు ఎంపీడీఓ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.సర్పంచ్ దాసు గుండె పోటుతో మృతి చెందడంతో నిబంధనల ప్రకారం ఉప సర్పంచ్‌ను సర్పంచ్‌గా కొనసాగాలని ఉత్తర్వు లు అందజేశామని పేర్కొన్నారు. అయితే ఆ ఉత్తర్వులను నిలిపివేయాలని ఉన్నతాధికా రుల నుంచి ఆదేశాలు వచ్చాయని స్పష్టం చేశారు.

వాహన తనిఖీలు



వాహనాల రికార్డులను తనిఖీ చేస్తున్న ఏఎంవీఐ ఉష

శృంగవరపుకోట: ఎస్.కోట – కొత్తవలస రూట్‌లో ఏఎంవీఐ (అసిస్టెంట్ మోటా ర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్) ఉష, ఎస్.కోట ఆర్టీసీ డిపో మేనేజర్ కె.రమేష్‌తో కలిసి సోమవారం స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. సుమారు 115పైగా వాహనాలను తనిఖీ చేసి, 11వాహనాలపై కేసులు నమోదు చేసి, 8 వాహనాలను సీజ్ చేశారు. రూ.1,20,000 అపరాధ రుసుం కట్టించారు. తనిఖీల్లో ఎస్.కోట ఆర్టీసీ డిపో సూపరింటెండెంట్ వెంకటరావు, రమణ, ఏడీసీ రాము, ఆర్ఎస్‌డీఐ వేణు, ఆర్‌సీ పురుషోత్తం పాల్గొన్నారు.

ఉద్యోగాల నుంచి తొలగిస్తే.... ఆత్మహత్యలే శరణ్యం



ఏపీఈపీడీసీఎల్ ఏడీఈ, ఏఈలకు నియామక, అర్హత పత్రాలు చూపిస్తున్న షిఫ్ట్ ఆపరేటర్లు, స్థానిక నాయకులు

- ఏపీఈపీడీసీఎల్ అధికారుల ఎదుట షిఫ్ట్ ఆపరేటర్ల ఆత్మహత్యాయత్నం
- రాజకీయ కక్షతో వేధింపులు తగవు
- పుర్రేయవలస సబ్‌స్టేషన్ వద్ద ఉద్రిక్తత



ఉద్యోగాల నుంచి తొలగిస్తే ఆత్మహత్యలే శరణ్యమని సబ్‌స్టేషన్ ఎదుట పురుగు మందు డబ్బాలతో షిఫ్ట్ ఆపరేటర్లు

చీపురుపల్లి: ఏడాదిగా విధులు నిర్వర్తిస్తున్న షిఫ్ట్ ఆపరేటర్లను తొలగిస్తే ఊరుకునేది లేదు.. ఉద్యోగాలు వస్తాయనే సబ్‌స్టేషన్‌కు భూములిచ్చాం .. ఉద్యోగాల నుంచి తొలగించాలని అధికారులపై ఒత్తిడి చేస్తున్నదెవరో ఇక్కడకు రమ్మని చెప్పండి.. విధుల నుంచి తొలగిస్తే ఆత్మహత్యలే శరణ్యమంటూ మండలంలోని పుర్రేయవలస గ్రామ పరిసరాల్లోని 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రంలో పని చేస్తున్న నలుగురు షిఫ్ట్ ఆపరేటర్లు ఆవేదన వ్యక్తంచేశారు. ఆపరేటర్లను తొలగించేందుకు వచ్చిన ఏపీఈపీడీసీఎల్ ఏడీఈ రమణ, ఏఈ ప్రభాకర్‌లను వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇప్పిలి అనంతం, పార్టీ మండలాధ్యక్షుడు మీసాల వరహాలనాయుడు, ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు నిలదీశారు. ఇంతలో షిఫ్ట్ ఆపరేటర్లు మీసాల బాలాజీ, సమిసెట్టి సురేష్‌కుమార్, రెడ్డి సతీష్, పల్లి సూర్యనారాయణలు పురుగు మందు డబ్బాలు తీసి ఆత్మహత్యకు సిద్ధంకావడంతో విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలొంది. సాయిమణికంట ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అనే సంస్థ ఆధ్వర్యంలో ఏపీఈపీడీసీఎల్ అధికారులు కాంట్రాక్టు పద్ధతిలో నియమించారని, ఇప్పుడు తొలగిస్తామంటే చావుతప్ప మరో మార్గంలేదన్నారు. వేతన సమస్య కూడా కార్మికశాఖ అధికారుల సమక్షంలో పరిష్కారమైందన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లామని ఏపీఈపీడీసీఎల్ అధికారులు తెలిపారు. వారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

విద్యార్థినులకు అభినందన



గజపతినగరం: జిన్నాం హైస్కూల్ విద్యార్థిని యశోదను అభినందిస్తున్న డీఈఓ మాణిక్యంనాయుడు

గజపతినగరం: పదో తరగతి పరీక్షల ఫలితాల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు సంబంధించి జిన్నాం హైస్కూల్ విద్యార్థిని పైల యశోద గజపతినగ రం నియోజకవర్గ స్థాయిలో ప్రథమ, జిల్లా స్థాయిలో తృతీయస్థానంలో నిలిచింది. ఈ విద్యార్థినిని డీఈఓ మాణిక్యంనాయుడు విజయనగరంలోని త న కార్యాలయంలో సోమవారం అభినందించారు. గజపతినగరం ఎంఈఓ-2 సాయి చక్రధర్, జిన్నాం హైస్కూల్ హెచ్‌ఎం త్రినాథరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి..



లక్కవరపుకోట: విద్యార్థినులను అభినందిస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి

లక్కవరపుకోట: పదోతరగతి పరీక్షల ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి సూచించారు. పదోతరగతి పరీక్షల్లో 592 మార్కులతో ఎల్.కోట మండల టాపర్‌గా కొట్యాడ ఉన్నత పాఠశాల విద్యార్థిని పి.భాగ్యశ్రీ, 588 మార్కులతో కొత్తవలస మండల టాపర్‌గా కొత్తవలస జ్యోతీబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థిని జి.పూజిత నిలిచారు. టాపర్లతో పాటు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను ఎమ్మెల్యే లలితకుమారి ఎల్.కోటలోని తన నివాసంలో సోమవారం అభినందించారు. ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు పద్మావతి, విజయ్‌కుమార్ పాత్రో, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరాల ప్రారంభం



శృంగవరపుకోట: వేసవి విజ్ఞాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంఈఓ-2 లక్ష్మి,తదితరులు

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు, వారికి వినోదం, విజ్ఞానం పంచేందుకు శాఖా గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయాల అధికారులు సూచించారు. గజపతినగరం, శృంగవరపుకోట, గుర్ల, మెరకముడి దాం, లక్కవరపుకోట, కొత్తవలస, గరివిడి మండల కేంద్రాల్లోని శాఖా గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరాలను సోమవారం ప్రారంభించారు. లైబ్రేరి యన్‌లు మాట్లాడుతూ 40 రోజుల పాటు విజ్ఞాన శిబిరాలు కొనసాగుతాయని చెప్పారు. శిబిరాల్లో డ్రాయింగ్, వ్యాసరచన, పుస్తకపఠనం, కాగితాలతో పువ్వుల తయారీ,అల్లికలు తదితర అంశాలపై శిక్షణ ఇస్తామన్నారు. అతిథులుగా ఎంఈఓలు, పలువురు ఉపాధ్యాయులు హాజరయ్యారు.

– గజపతినగరం, శృంగవరపుకోట, గుర్ల, మెరకముడి దాం, లక్కవరపుకోట, కొత్తవలస, చీపురుపల్లిరూరల్(గరివిడి)



కొత్తవలస: విజ్ఞాన శిబిరాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరిస్తున్న లైబ్రేరియన్ రామలక్ష్మి, ఉపాధ్యాయులు



మెరకముడిదాం: మాట్లాడుతున్న ఎంఈఓ-2 ధర్మశ్రీను



లక్కవరపుకోట: గ్రంథాలయంలో పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు



గుర్ల: విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయుడు త్రినాథరావు



చీపురుపల్లిరూరల్(గరివిడి): మాట్లాడుతున్న ఉపాధ్యాయుడు సత్యశ్రీనివాస్



గజపతినగరం: శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్న లైబ్రేరియన్, ఉపాధ్యాయులు